ఓమ్

శ్రీ శ్రీ శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతులు
శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారి

జీవిత చరిత్ర - బుఱ్ఱకథ

23
ది 20-3-75 శిల్వరి జూబిలీ
శుభసమయమున
మద్గురుదేవుల - పాదపద్మములకు సమర్పణ

రచన:
స్వామిభక్తులు - సోదరి - లక్ష్మికాంతమ్మ
యీదర.
నూజివీడు తాలూకా, కృష్ణాజిల్లా.

ఓమ్



శ్రీ శ్రీ శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య
విద్యాప్రకాశానందగిరి స్వామివారు

ఓమ్

శ్రీశ్రీశ్రీ శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి

జీవితచరిత్ర - బుఱ్ఱకథ

అష్టోత్తరం - పాటలు

23
ది 20-3-75 శిల్వరి జూబిలీ శుభసమయమున మద్గురు
దేవుల - పాదపద్మములకు సమర్పణ

రచన

స్వామి భక్తులు - సోదరి - లక్ష్మీకాంతమ్మ

నూజివీడు-తాలూకా
యీదర
కృష్ణా - జిల్లా

విజ్ఞప్తి

జగజ్జీవేశ్వరులుగా వెలుగుచున్న ఘన స్వరూపులగు స్వర్వేశ్వరుని కృపచేతను, లోకపావనా తత్పరులగు మహర్షి పుంగవుల కరుణ చేతను, మద్గురు దేవులు దివ్యానుగ్రహము చేతను, దైవాత్మ స్వరూపులు దైవకార్య విరతులు దైనార్పిత హృదయులగు ప్రియాత్మ బంధువులకు మా విజ్ఞప్తి యేమన- చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వర సువర్ణముఖ నదీ సమీపమున గల శ్రీశుక బ్రహ్మాశ్రమ పీఠాధి పతులగు శ్రీ గురుదేవులు శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారిచే వ్రాయబడిన గీతామకరందము అను గ్రంధము మా ఆత్మీయ సోదరి దగ్గర చూచి మనంబు నెంతయో ఆనందమొంది శ్రీ గురుదేవులను కలంది గ్రంధము చూడగా పండితులకు పామరులకు మనంబు మారి కర్మభక్తి జ్ఞానోదయంబగునట్లు ఆ మహర్షి రచించిన రచనలకు నెంతయో తన్మయమొంది తిని. కాని అప్పటికి శాస్త్రములందుగాని, గీత— సాంఖ్యము గాని పరిచయము లేనందున, ఆనందమే కాని అర్థము గ్రాహ్యము కాక పోయినా గురుదేవులను స్మరించుచు, దినచర్యగా చదువు చుండగా మద్గురు దేవులు దివ్యానుగ్రహముగా గీతయందు ఆసక్తి జనించెను. కొంత భావగ్రాహ్యమయ్యెను. మరల కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా నూజివీడు పట్టణ పౌరులు స్వామీజీచే 10 వ గీతాయజ్ఞము జరిపించగా గీతామక

రంద పరిచయముచే స్వామిబోధ శ్రవణము చేయవలెనని నిత్యము ఆ పవిత్ర అమృత వాక్సుధారసము గ్రోలితిని. నూజివీడు పరిసర బహు ప్రజానీకము, పెద్దలన్నట్లు భ్రమర కీటక న్యాయముగా బహు ప్రజా మనంబుమారి బాల బాలిక స్త్రీ పురుష సహితము ప్రతి ఒక్కరు చేత గీతపారాయణ మేర్పడెను ఆ సుదిన సమయమున మా సోదర కుటుంబ సహితముగ మా ఆధ్యాత్మిక పరివేదనా జిజ్ఞాసను సవినయముగా స్వామీజీకి విన్నవించగా పరమ దయాళువులగు మద్గురు దేవులు. ద్విజత్వము ప్రసాదించిరి. అట్లే స్వామిని నిత్యారాధ్య దైవముగా సేవించు చుండగా మా సోదరులు స్వామి అనుగ్రహముగా స్వామి జీవిత చరిత్ర సోదరులుయగు శ్రీ బ్రహ్మచారి గోపాల్‌గారు వ్రాసిన చరిత్ర చూచి శ్రీగురు దేవులు జీవిత చరిత్ర బుజ్జి కథగా వ్రాయవలెనని పరిచితయగు ఆత్మీయసోదరిని కలుపుకుని స్వామి జీవిత చరిత్ర అష్టోత్తరము, పాటలు వ్రాసిచూపించి విజ్ఞప్తి వ్రాయ కోరగా స్వామి అనుగ్రహముగా బుద్ధికందినంత వ్రాయుట మైనది. కాన ప్రియాత్మ బంధువులైన పాఠకులు యిందు పొరపాటు వేలైనావున్న యీవుపాధిని యని సారాంశము వున్న గురుదేవులవని గ్రహించ ప్రార్థన.

S. సుశీలాదేవి.

ఓం

ఓమ్. తత్ సత్

ఓమ్. ఓమ్ ఓమ్.

ఓమ్ నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా
సంప్రదాయ కర్తృభ్యో వంశ ఋషిభ్యో
మహద్భ్యోనమో గురుభ్యః

శ్లో॥ ఓం, గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మైశ్రీ గురవేనమః

శ్లో॥ ఓం హేమద్గురుం మహయోగి పాహిమాం భక్త
వత్సలా

త్వమేవమహయోగి. సర్వం సర్వత్ర సర్వదా॥

శ్లో॥ ఓం యుక్తా హార విహారాయ. వివిక్తస్థలవాశినే
మలయాళియ తీర్థాయ బ్రహ్మ నిష్ఠాయతేనమః

శ్లో॥ ఓం సచ్చి దానందరూపాయ. జ్ఞానవైరాగ్య దాయినే
అసంగానంద శిష్యాయ. రామయోగీయ తేన్నమః

శ్లో॥ ఓం విశ్వాసస్థైక కంద్దాయ నిర్మలాయ చిదాత్మనే
జ్ఞానోత్త మాయ శ్రీ విద్యానందస్వామి యతే
న్నమః

శ్లో॥ ఓం ఓంకార తత్వ మారూఢాయ
అద్వైతామృత సుభోధకాయ
విఠదాస హృదయ నివాసాయ
మద్గురు విద్యా ప్రకాశాయనమః

ఓమ్ శ్రీ శ్రీ శ్రీ సీతా వధూత మహయోగినికి జై జై
శ్రీశ్రీశ్రీ బ్రహ్మీభూత సద్గురు మలయాళ స్వాముల వారికి
జై. జై.

శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస రామయోగికి-జై జై
శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య విద్యా
నందగిరి స్వామికి జై జై

శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస పరివ్రాజకా చార్య
విద్యా ప్రకాశానందగిరి స్వామికి జై జై

ఓం సహనావతు – సహనౌభునక్తు
సహవీర్యం. కరవావహై
తేజస్వినావధీత మస్తు
మావిద్విషావ హై
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తల్లి॥ అక్కా-ఎవరెవరో స్వాములకు జై జైలు కొట్టు
చున్నావు బాగానే వుందికాని యీ ఆఖరుసారి జై
కొట్టిన స్వాముల వారిపేరు. మొదటనో విన్నట్లు గుర్తు…
ఆ మరచాను కృష్ణాజిల్లా లో నున్న నూజివీడులో వీరు 18
రోజులు గీతాయజ్ఞము చేసినారుగదూ. ఆ స్వాముల
వారేనా వీరు

అక్క! అవును చెల్లి 18 రోజులు 18 అధ్యాయములు గీతా యజ్ఞము జరిపి. తమ అమృతమైన బోధా ప్రవాహముతో పండితుల నుండి పామరుల వరకు వుఱ్ఱూత లూగించిన స్వాముల వారు వీరే

చెల్లి! అమ్మబాబో, వీరు సామాన్యులుగారన్న మాట అయితే వీరి జీవిత చరిత్ర వినాలనే కుతూహలముగా వున్నది నీకు తెలిసినంతవరకు. కాస్త వినిపించు.

అక్క! అలాగే,, వారి దివ్యమైన చరిత్ర వున్నది వున్నట్లుగా మనము వర్ణించే శక్తి లేకపోయినా మన బుద్ధికి అందినంతగా. కథారూపముగా చెప్పుకుందాము.

చెల్లి! సరే అలాగే,, అయితే యిక మొదలుపెట్టు.

జగత్ జానేశ్వరులుగా వెలుగుచున్న సచ్చిదానంద ఘనస్వరూపమగు సర్వేశ్వరుని కృపచేతను. మహర్షి పుంగవుల కరుణచేతను. సద్గురుదేవులదివ్యానుగ్రహము చేతను" గురుదేవులగు శ్రీ శ్రీ శ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్యులగు శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారిపాదపద్మములకు వందన మాచరించి, కథను మొదలు పెట్టు దాము.

చెల్లి! సరే వందనముతో పాట ప్రారంభము చేయి.

(పాట)

శుక బ్రహ్మాశ్రమవాసీ. బ్రహ్మఋషి వందనమయ్యా
విద్యానంద ,, మా ,, వందనమయ్యా, విద్యానంద ,, తను ధన మన ప్రాణంబులు యివిగో దయతో ,, గైకొను సద్గురువర్యా. ||శు||

1. మహర్షి సద్గురుమలయాళ స్వాములు మహిలో చేసిన తపము ఫలించిది.
మహాత్మసీ,, దర్శనమాయె. మహదానందము మాకందరకు ||శు||

2. కర్మయు. భక్తియు. జ్ఞానము. యోగము. కరుణతో మాకు. నొసగుమయా!
కరుణామయ నీ దయ మాపై.కల్గుట మా! భాగ్యమయా ||శు||

3. జ్ఞాన విజ్ఞానము తెలియని మాకు. గీత ప్రభోధము చేసితిరి.
మాజీవిటి పురగీతాయజ్ఞమె. హృదయ జ్యోతియై నిలచేనుగా. ||శు||

4 వాసిగాను యాదర పురదాసుల ఆశయముల నెరవేర్చుమయా!
భాసురముగ ఆ పరమేశ్వరుడిల భక్తుల బ్రోవగ బంపెను మిమ్ముల. ||శు||

(విఘ్నేశ్వర - సరస్వతి ప్రార్థన)

రగడ = తంధానా - తంధాన. తంధాన.

ఈశ్వరతనయా - విఘ్నేశ్వరా ||తం||
శ్రీ గణనాయక - సిద్ధి వినాయక ||తం||
పార్వతి తనయా - పాపవినాశక ||తం||
పరాపరములకు - ప్రథమ పూజ్యుడా ||తం||
మస్తకంబుతో - మరిదాసోహము ||తం||
రచయిత కవులను - రంజింపజేయుము ||తం||
అమ్మా అమ్మా - ఆది సరస్వతి ||తం||

రగడ = ఆకృతిగొనుమా – ఆది భారతి ॥తం॥
ఆ పరవిద్యకు – ఆదిమాత ॥తం॥
అర్పింతు నా – తను ధన మనము ॥తం॥
వాక్కున మనమున – కరమున నిల్పి ॥తం॥
ఆత్మ విద్యకూ – సుప్రకాశిని – ఆదరించు తల్లీ।

(కథా ప్రారంభము)

రగడ = ఓ గురుదేవా శ్రీ గురుదేవా – ఓమ్ గురుదేవా,,
బోధగురువు – కారణగురువు – పరమగురువర్యా ॥ఓ॥
తనుధనమనము-ప్రాణమువిడిగో-దయతో గొనుమయ్యా ॥ఓ॥
నీదు చరితము వ్రాసి తెల్పుటకు – నేర్పు చాలనివ్వు. ॥ఓ॥
పరమ పూజ్యులగు – భక్తులందరకు – తెల్పెదవినరండీ ॥ఓ॥
విను ఓ తెల్పెద మద్గురు చరితము-వివరముగానేడు. ॥ఓ॥
నైష్ఠిక బ్రహ్మ-చర్యముపల్పెను. మద్గురు దేవులూ ॥ఓ॥
అనుష్ఠాన వేదాంతము–తెల్పెను. అనువుగ భక్తులకు ॥ఓ॥
గీత ప్రబోధము–దేశమంతయు – బోధ చేయుగురువు. ॥ఓ॥
గీతా యజ్ఞము నాల్గు దిశలలో-చాటిచేయు గురువూ. ॥ఓ॥
కర్మయు భక్తియు. జ్ఞానము యోగము కరుణతో
బోధించు। ॥ఓ॥
బాల్యయౌవన కౌమార ప్రదలలో బాలుడుగా మెలగు ॥ఓ॥
విద్యా ప్రకాశ ఆనందగిరి – శరణము గురుదేవా। ॥ఓ॥
శుక బ్రహ్మ శమ, వాశి మద్గురు–శరణము గురుదేవా. ॥ఓ॥
ఓ గురుదేవా. శ్రీ గురుదేవా ఓమ్ గురుదేవా।

చెల్లీ। అయితే అక్కా యింతకు యిప్పుడు నీవు చెప్పేవ దేమిటి.

అక్క,, యిప్పుడు చెప్పినది మద్గురు చరిత్ర యిక చెప్ప బోవునది మద్గురు జీవితచరిత్ర.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును. మద్గురు జీవితచరిత్ర సావధానముగావిను.

రగడ,, భళానంటిభాయి.సోదరి. మేల్ భళానోయి సహోదరి.

తల్ కల్పానా ధరణిలో సై
ఆంధ్రదేశము – అందునా సై
ఘనమైనా – కృష్ణ ప్రక్కనా సై
గట్టుపైన – కనక దుర్గయూ సై
దుర్గప్రక్కన – బెజవాడయూ సై
సంబెండామత – పట్నమూ సై
పట్నములోబహు – ప్రజలూ సై భళా
బ్రాహ్మణులు – క్షత్రియులూ సై
వైశ్యులునూ – శూద్రులునూ సై
ఆదిగా గల – వర్ణముల్ సై
నాల్గు వర్ణముల్ – సదశయూ సై
న్యాయముగా – నడచుచుండెను. సై భళా
పూజ్యులైన – పుణ్యదంపతుల్ సై
రాజయోగి – రామస్వామియు సై
సాధ్వీమాత – సుశీలయూ సై
ఆ పతి పత్నులకు – సంతానమూ సై

పంచమ పుత్రుల - ఓడసిరి సై
మధ్యవారు – మద్దురు దేవుల్. భళా
భళానంటి భాయి సోదరి, మేల్ భళానోయ్ సహో
దరి

చెల్లి,, అయితే అక్కా మద్దురు దేవులు మొన్నవ వారంటివి.

అక్క,, మొన్నవవారా, ఆత్మావలోకనిమగ్నులైన ఆ సాధు మూర్తియగు రామస్వామిగారు సాధ్వీమాతయగు సుశీలాదేవిగారు అను పుణ్య దంపతులకు మూడవ వారుగా జన్మించారు.

చెల్లి,, అట్లానా అక్కా మన స్వామీజీ జననము యెట్లంటివి.

అక్క,, యెట్లానా విను. స్వామీజీ జన్మస్థానము బందరు- బందరులో ఆనందనామ సంవత్సర చైత్ర బహుళ సోమవారమునకు సరియగు 1914 సం॥ ఏప్రియల్ 18 తేదీ సోమవారము ఉదయము 8. గం॥ లకు అనూరాధా నక్షత్రమున జననమైరి.

చెల్లి,, అట్లానా,,

అక్క,, అవునవును.

చెల్లి,, ఏదీ,, మద్దురు జననము మరల ఒకసారి చెప్పు.,,

అక్క,, అయితే,, విను.

రగడ,, తంధాన - తంధాన - తంధన.

పంచ వాయువుల్ – ప్రకాశించగా ॥తం॥
ఉపవాయుల్ - కుప్పించగ ॥తం॥
ప్రణవ నాదముతో - పయనమయ్యెను ॥తం॥
దశ దిశలందున - దీప్తి చెందగా ॥తం॥
షోడశ కళలతో – శోభిల్లామా. ॥తం॥
వచ్చెను ప్రణవనాదముతోను-ధరణిపైకొచ్చె ॥తం॥

చెల్లి,, అయితే అక్కా పంచ వాయువుల నియూపవాయువు లనియు దశదిశలనియు చెప్పావే అది ఏమిటో కాస్త చెప్పు.

అక్క,, అయితే విను. పంచ ప్రాణములనగా సమాన. వ్యాన. ఉదాన. ప్రాణ. అపాన. అనియు ఉపవాయువు లనగా, నాగ. కూర్మ. కృకర. దేవదత్త. ధనంజయ. వాయువు లనియు. దశదిశలనగా అష్టదిశలు. పృథివి. ఆకాశము అనియు యిక కళయనగా యీ దృశ్య కళా రూపమునకు అతీతమైన కళయనియు.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును.

రగడ,, తంధానా - తంధాన - తంధనా.

అతీతమైనది - ఆయన నామము ॥తం॥
ఆనంద మోహను - ఆయన నామము ॥తం॥

ఒకటి రెండు మూడు - నాల్గు వత్సరాల్ ॥తం॥
వచ్చెను పంచమ -వత్సరంములు ॥తం॥
చక్కగాను ఒక - సుదినము చూచి ॥తం॥
తల్లి దండ్రులు - తగు బంధువులు ॥తం॥
ప్రాథమిక - పాఠశాలకు ॥తం॥
పంపిరి బాలుని - పాఠశాలకు ॥తం॥
అక్షర క్షర - అభ్యాస మైతే ॥తం॥
ఊర్ధ్వ భావముగ-ఉపాధ్యాయులు ॥తం॥
ప్రణవాక్షరముతో - ప్రారంభము చేసె ॥తం॥ ॥తం॥

చెల్లి,, అక్కా అయితే అప్పుడు మద్గురు స్వామిజీ ఎలా చదువు చున్నారు.

అక్క,, అంత తొందర రెందుకు యిదుగో విను.

రగడ,, భళావంటి భాయి సోదరీ - మేలు భళానోయి సహోదరి

చిన్నపిల్లలూ - అందరూ సై
చిలిపి చేష్టలూ - చేసినా సై
వారితో యెప్పుడు - కూడకా సై
వంటరిగానే - చదువుచూ సై
ఒకటి రెండు మూడు - తరగతులే సై
నాలుగు అయిదు - తరగతుల్ సై
ఫస్టు మార్కుల - ప్యాసుతో సై

ఫస్టు ఫారములో - చేరారా సై
భళావంటిబాయి సోదరి. మేలు భళానోయ్ సహోదరీ,,

చెల్లి,, అయితే అక్కా మద్గురు స్వామీజీ అంత బాగా చదువు కున్నారన మాట.

అక్క,, అవునవును,,

చెల్లి,, స్వామీజీయే కాదు నేను బాగానే చదివాను.

అక్క,, అయితే ఏదీ నీ చదువు యొక్క చురుకు దనము కాస్త వినిపించు.

చెల్లి,, నేనా, మూడు మాసములకు ఒక్క అక్షరము నేర్చుకుని మూడు సంవత్సరములకు ఒక తరగతి ప్యాసు అయినాను.

అక్క,, అయితే యిప్పటికి ఎన్ని తరగతులు చదివినావు.

చెల్లి,, యిప్పటికా, క్రమపడి, క్రమపడి, మొదటి తరగతి ప్యాసు అయ్యాను.

అక్క, అయితే మద్గురు స్వామీజీ. అలాకాక ప్రతితరగతికి ఫస్టు మార్కులతో ప్యాసు అయ్యారు. స్వామీజీ యిలా చదువుచుండగా. తండ్రిగారైన పూజ్యశ్రీ రామస్వామిగారు గుంటూరుజిల్లా బాపట్లలో లారి ష్టరుగా పనిచేయుచుండగా మద్గురు స్వామిజీ చిన్న తనమునకే పరివర్తన మెలావుండెనో విను.

చెల్లి,, ఏ దేది. కా స్త వినిపించు.

రగడ,, జై గురుదేవా — జై జై సీకు.

అన్ని జీవులకు — ఆధారభూతుడు జై
ఆది స్వరూపమె — అఖండమనియు జై
కనపడుదంతయు - కానరాదని జై
కానరానిదే — అఖండమనియు జై
సిరిసంపదలు - స్థిరములుకావని జై
నిష్కామసేవయే - నిజకర్తవ్యము జై
సగుణ నిర్గుణ - రెండిటిలోన జై
సగుణ పూజయే - ప్రథమ సాధనని జై
సోదరులభావం — శోధనజేసియు జై
సద్భావముగల - సోదరులగూడి జై
సత్సుచిత్తుల - హితులగరపుచు జై
సోదరులు తా - మెల్లరు గూడి జై
శిల్పవిగ్రహాల్ — చేతను బూనియూ జై
కరమునగొడుగులు - ఘనముగబట్టి జై
సీతారాముల — సేవజేయుచు జై
వింజామర తా — ప్రక్కవేయుచూ జై
పూరి ప్రజలలో ఘనవేడుకతో — పూరేగింపుచునూ
జై గురుదేవా జై జై సీకు.

చెల్లి,, అయితే అక్కా అట్లు పూరేగింపు చేయువది మన స్వామీజీయేన.

అక్క,, అవును. మన స్వామీజీయే. చిన్ననాటినుండియే తోటి సోదరుల ప్రవర్తన. భావములను గ్రహించి మంచివారని తనకు తోచినప్పుడే వారితో స్నేహము చేసెడివాడట అదియును గాక యీ చరా చర ప్రాణి కోట్లకు ఆధారమైన ఒక అఖండ సామర్థ్యము గల ఆది దైవము కలదని గ్రహించి అట్టి దైవమును స్మరించి సేవించి పూజించి ఆయన సన్నిధి చేరుటయే మానవధర్మమనియు. మంచి భావముగల తోటి సోదరుల గూడి రాతి శిల్పన సీతారామ విగ్రహములను తీసుకుని. తాను ప్రక్కన వింజామర వీచుచూ యింకా కొందరు భక్తులతో పూరిలో బజారులన్నియు యిలా నామము చేయుచు సీతారాములను పూరేగించు చుండెడి వారట.,,

నామం,, హే కరుణాకర, హే పరమేశ్వర
హే జగదాలయ, పాలయమాం
హే నిరుపాధిక, నిరుపమనిర్మల
హే జగదీశ, విలోకయ మాం॥ హే॥

అక్క,, యీ విధముగా మన స్వామీజీ భగవన్నామము చేస్తువుండేవారట యిట్లు కొంతకాలము జరుగు చుండగా మద్దురు స్వామీజీ, బి.ఏ. ప్యాసు అయినా రట వెంటనే తండ్రిగారైన పూజ్యశ్రీ రామస్వామి

గారు స్వామిజీని కాశీలో సంస్కృత విశ్వవిద్యాలయములో ప్రవేశింప జేసిరట అప్పుడు కాశీలో పాఠశాలయందు స్వామిజీ ప్రవర్తన యెట్లువున్నదనగా.

రగడ,, రామ రామ శ్రీరామా రామా—రామా రఘురామ

విశ్వేశ్వరుని వాసమైన — శివకాశీపురమునియూ ।రామ।
సృష్టి స్థితి, లయస్థానము - శివకాశీయనియూ ।రామ।
అన్ని విద్యలకు సారభూతముగు-ఆత్మవిద్యయనయు ।రామ।
భాషలలో అతిపవిత్రభాష—సంస్కృత భాషనియూ।రామ।
యెన్ని భాషలు తెల్పవగాని - వేదములూ వరకే ।రామ।
సారభూత వేదాంతము తెల్పెడిదిన - సంస్కృత
భాషనియూ ।రామ।
నెమ్మనమ్మున నమ్మి సద్గురు-నేర్చుచుండెవిద్యా ।రామ।
తరికిట, ఝుం, తరికిట.

చెల్లి,, అయితే అక్కా అప్పుడు యేమి జరిగినది.

అక్క,, యిదుగో విను. యిట్లు సద్గురు దేవులు విచారణా యుక్తమైన విద్య నేర్చు చుండెను. ఆ సమయమున సాధుమూర్తులన్నా, సత్యవాదులన్నా, శాంతి యుతులన్నా సద్గురుదేవులకు యెంతయో ప్రీతి యిది యిట్లు వుండగా।

రగడ,, తంధానా — తంధానా - తంధానా.

ఆంధ్రదేశమున - ఆంధ్రులందరు ॥తం॥
బానిసత్వమున - జరగుచుండెను ॥తం॥

బానిసత్వమును - బాపుటకొరకై ॥తం
ఆంధ్రులలోనున్న - అగ్రనాయకులు ॥తం
స్వరాజ్యసాధన - పోరాటమును ॥తం
సత్యశాంతములు - సాధనలనియు ॥తం
మహాత్ముడు మన - గాంధీతాతయు ॥తం
వల్లభాయ్ సర్దార్ - పటేల్ ॥తం
టంగుటూరి ప్రకాశం - పంతులు ॥తం
మొదలుగాగల - అగ్రనాయకులు ।తం
సత్యాగ్రహములు - సాగిచేయుచుండె ॥తం
తంధానా। తంధానా। తంధానా।

చెల్లి,, అయితే అక్కా అప్పుడు ఏమి జరిగినది.

అక్క,, యిదుగో చెప్పుచున్నాను విను. యిట్లు ఆంధ్రదేశ స్వరాజ్యముకొరకై సత్యాగ్రహముచేయు. ఆధ్యాత్మిక సమన్వయ రాజకీయ నేతలగు సత్య ధర్మ శాంతములకు అధినేతలగు మనగాంధితాత మొదలగు మహాత్ములలో ఆధ్యాత్మిక రాజకీయ చర్చలు చర్చించుచు, భావి ఆధ్యాత్మిక జీవితమునకు నాంది యన్నట్లు వెలుగుచుండిరి. యిది యిట్లుండగా కారణ గురుదేవులగు శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మభూత సద్గురు నల యోగి స్వాములవారు దేశాటనచేయుచు గడచిన పవిత్రమైన ఏకాదశి రోజుకు బెజవాడ రామస్వామిగారి స్వగృహము చేరిరి.

చెల్లి,, అయితే అక్కా యీ స్వాములవారిది ఏ గ్రామము, ఏ ఆశ్రమము; ఏ సాంప్రదాయము, తరువాత ఏమి జరిగినది.

అక్క,, అంత తొందరెందుకు, యిదుగో విను.

రగడ,, శ్రీరామ జయరామ రాఘవా.

ఆయన దేశము - ఆంధ్రదేశము ।శ్రీ
చిత్తూరు జిల్లాలో - కలదు ఏర్పేడు ।శ్రీ
ఆ గ్రామమున - ఆశ్రమమొకటి ।శ్రీ
స్వర్ణముఖినది - వ్యాసాశ్రమము ।శ్రీ
సాంప్రదాయము - గిరి సాంప్రదాయం ।శ్రీ
వంశఋషిభ్యో - మహర్షులారా ।శ్రీ
దక్షిణామూర్తి - చేతు వందనము ॥శ్రీ
జ్ఞానసిద్ధముని - పద్మభువంశతే ॥శ్రీ
వసిష్ఠ శక్తిం - వన్దే మహాముని ॥శ్రీ
పరాశరముని - ప్రణతు లివిగో ॥శ్రీ
కృష్ణద్వైపాయన - వ్యాసమహాముని ॥శ్రీ
వ్యాసపుత్రశ్రీ - శుకమహేంద్ర ॥శ్రీ
మాణ్డూక్యకారి - గౌడపాదాచార్య ॥శ్రీ
గోవిందభగవత్ - శంకరాచార్య ॥శ్రీ
నారాయణ - యతీంద్రాయ ॥శ్రీ
అస్మదీయా - అసంగానంద ॥శ్రీ

చెల్లి,, అయితే అక్కా వీరందరూ గురువులేనా!

అక్క,, అంత తొందరెందుకు విను. యీ మహనీయులు వంశపరంపరులు.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును. వారిలో కడవారు యీ మలయాళ స్వాములవారు.

చెల్లి,, అట్లనా.

అక్క,, అవును.

చెల్లి,, వల్లె గాధ చాలా ఉన్నదే యీ స్వాములవారు సామాన్యులు గారన్నమాట.

అక్క,, ఆ. మరేమనుకున్నావు.

చెల్లి,, వరే దరిమిలా ఏమి జరిగినది!

అక్క,, యిదిగో విను. శ్రీశ్రీశ్రీ సద్గురు మలయాళ స్వాములవారు శిష్యజన సమేతముగా పూజ్యులైన మన రామస్వామిగారి గృహమునకు వచ్చిరి. రామస్వామిగారు గురుసేవ యెలా చేయుచున్నారో విను.

రగడ,, తంధానా-తంధాన-తంధన.

గురురాకకు తా - యెదురుగ వెళ్ళి ।తం
సాగిలి చేసెను - సాష్టాంగదణ్ణము ।తం
గురుపాదు కలను - కరమున నిడుకొని ।తం
చతుర్ శుశ్రూషల్ - చక్కగ చేసి ।తం
సాటి మిత్రులకు - సాగిల్ మ్రొక్క ।తం
శ్రీ మలయాళ - స్వాములవారికి ।తం

పాలిడి తుల - సోదరులారా ।తం
పచ్చాపులు నూలతో - ఫలహారములతో ।తం
వినయము గానే - విందు చేసినారా ।తం

చెల్లి,, అయితే- దరిమిలా ఏమి జరిగినది!

అక్క,, ఆ సాయంకాలం శ్రీవారి ప్రసంగములు ఏర్పాటు చేసిరి. ఆ సమయమున శ్రీ మలయాళ స్వాముల వారు ఆ గృహమును, వారి కుటుంబ ధార్మిక. ఆదర్శ, ఆధ్యాత్మిక జీవితమున కచ్చెరువొంది యిట్లనిరి. అది యేమన,

శ్లో,, నివృత్తరాగస్య గృహం తపోవనం

అను సూక్తి రీతిగా యిది తపోవనముగా ఉన్నదని నుడివిరి. ఆ సమయమున శ్రీ రామస్వామిగారికి తమ పుత్రు లలో ఒకరిని ఆధ్యాత్మిక క్షేత్రమున, నివృత్తిపరునిగా చేయవలెనను సత్సంకల్ప మొదవెను. అంతట నాడు దేశ ములో మహాత్ములలో శ్రీ మలయాళస్వాములవారు అగ్ర గణ్యులుగా నుండుటచే వారికే తమ పుత్రులలో నొకరిని నివృత్తి ధర్మావలంబనమునకై సమర్పించ నిశ్చయించి అందుకు తగినవారు తమ పుత్రులైన అయిదుగురిలో ఎవరా యని పరికించగా తగు పంచాక్షరములగ్గి పాండవమధ్యముని వలె కోళిల్లు తమ మూడవ పుత్రరత్నమగు యీ ఆనంద మోహనుకే తగుదురని తలంచి వారికి తమ కోర్కెను

తెలియజేసిరి. అప్పుడు మన చరిత నాయకులైన ఆనంద మోహన్ తమ మోదముతో తమ అమోదము తెల్పిరి. తత్‌క్షణమే ఆ బహిరంగ సమావేశమున శ్రీ రామస్వామి గారు తమ తృతీయ పుత్రుడగు శ్రీ ఆనందమోహన్‌ని భావి కాలమున లోకమును ఆనందముతో మోహింపజేయుటకై శ్రీ మహర్షి మలయాళస్వాములవారి కడ నివృత్తి ధర్మ శిక్షణ నిమిత్తము సంపూర్ణముగా సమర్పించివైచిరి

రగడ,, తంధానా-తంధాన-తంధన

శ్రీ మలయాళ - స్వాములవారు ।తం
పల్పుష్యందు - చిక్కె గదా యని ।తం
హృదయానందము - మేరలే కను ।తం
ఆనందముతో - అశ్రుధారలు ।తం
జలజలరాల్చెను - బాష్పజాలములు ।తం
ఆనందముతో - ఆసంగనందులు ।తం
చాలగాను ఆ స్వాములవారు సంతోషించిరిగా
తంధానా, తంధాన తంధన.

చెల్లి,, అయితే అపుడు ఆ స్వాములవారు ఏమంటున్నారు.

అక్క,, యిదుగో చెప్పెద విను. స్వాములవారు తమ హృదయానందమును ఆనందబాష్పముల ద్వారా తెలియజేసిరి. అట్టి సమయమునకే పల్కిరెల్లరు స్వాములవారిని యెట్లు కొనియాడుచున్నారో విను.

రగడ,, భగవంతీభాయి సోదరీ—మేలుభగవానోయిసహోదరి

సద్గురు మలయాళ — స్వాములు సై
సమిష్టి పుణ్య - సంపన్నులూ సై
ఆంధ్రుల నుద్ధ - రింపవతరించె సై
గురువు గాక - సద్గురువులూ సై
దొరుకుట చాలా - దుర్లభం భగవంతి

చెల్లి,, సర్లే నీవు చెప్పినదంతా నిజమే కాని సమిష్టి పుణ్యమనియు, గురువుగాక సద్గురువు అన్నావే అవి కాస్త చెప్పు.

అక్క,, యిదుగో విను సమిష్టి పుణ్యమనగా సంచిత ప్రారబ్ధములో మునకలాడుచున్న జీవులకు తమకు సాధ్యమైనంతవరకు సుశిక్షణ పుణ్యాగామినులుగా చేయు భావము గలవారనియు యిక గురువులు సద్గురువులు అనగా సామాన్య గురువులు అనగా తమ ధర్మమును నెరవేర్చుమని ఆ[illegible] శ్రేయస్సు కొరకు ప్రయత్నించరనియు, యిక సద్గురువు అనగా శిష్యులను సద్వస్తువగు ఆత్మయొద్దకు చేర్చువరకు సత్ఫలము అనుష్ఠానములతో దిగ్దర్శన మొనర్చువాడే సద్గురువు.

చెల్లి,, అమ్మయ్య బాబో అట్లానా. నేను కాషాయవస్త్రములు కట్టిన వారందరూ గురువులే అనుకుంటున్నాను.

అక్క,, కాదు కాదు యిదుగో యీ మలయాళస్వాముల వారే సద్గురువులు.

చెల్లి,, ఆ. అట్లానా...

అక్క,, అవును మరేమనుకుంటున్నావు. యీ మలయాళ స్వాములవారే సద్గురుదేవులగు ఆనందమోహనులకు 1988 సం॥న శుభముహూర్తమున పంచాక్షరీ మంత్రోపదేశము నొనరించిరి కాని, సద్గురుదేవులు యింతకు పూర్వమే సంస్కృత విజ్ఞాన సంస్కారములో గాయత్రి జపమంత్రము, కొన్ని ఉపనిషత్తులు అధ్యయనము చేసియుండుటచే యిప్పుడు గురూపదేశముచే పరిపూర్ణశుద్ధాంతఃకరణులై బ్రహ్మతేజముతో వెలుగొందుచుండిరి.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును. తరువాత సద్గురుదేవులు ఆహారనియామకములు విను.

తందాన తందాన తానే తందానా
గౌరవనీయులు - సద్గురుదేవులు ॥తం
పందొమ్మిదొందల — ముప్పైఫవత్సరాన ॥తం
సాధుమూర్తి మా - సద్గురుదేవులు ॥తం
ఆధ్యాత్మసాధన - అభివృద్ధి కొరకై ॥తం
ఆచరించెసట - ఆహారనియమము ॥తం
ఆ నియమములు విన్న — ఆశ్చర్యమొదవు ॥తం

ఆహారము జాడ - అంతర్యాహారము ।తం
పచ్చికొబ్బరి - వడపప్పులతో ।తం
ఇంధనాద్యములు - చేయుమాను ।తం
మలరహితులైరి - సద్గురుదేవులు ।తం
ఆధ్యాత్మసాధన - ఆచరించుచునే ।తం
ఆంధ్ర విశ్వ - విద్యాలయమున ।తం
బి ఏ తాను - పట్టభద్రులైరి ।తం
తంధాన తంధాన తానే తంధానా.

చెల్లి,, అయితే అక్కా యేదేని నీవు యిప్పుడు చెప్పిన గాధ మరొక విధముగా నున్నట్లున్నదే యింకొక సారి చెప్పు.

అక్క,, అయితే విను. సద్గురుదేవులైన ఆనందమోహన్లు శ్రీశ్రీశ్రీ సద్గురు మలయాళస్వాములవారి వద్ద గురూపదిష్ట తీసుకొనియు ఆంధ్ర విశ్వవిద్యాలయములో తాను బి ఏ పట్టభద్రులైరి. కాని యీ ఆహారనియమమున్నది సద్గురుదేవులు 1940 సం॥ నుండియే సంస్కృత విజ్ఞానముచే యింకా కొన్ని ఉపనిషత్తుల అధ్యయనముచే ఆధ్యాత్మికసాధనకు యీ ఆహారనియమము అనునది అనువగు పునాదికి వార వంటిది అని భావించి, అప్పటినుండియు యీ నియమమును చేయుచు మలరహితులైరి. మల రహితముగా (1) మలమనియు (2) విక్షేపమనియు

(2) ఆవరణమనియు యీ మూడు ఆవరణదోషము లచే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికాజ్ఞానమున ముందంజ వేయలేకపోవుటకు కారణము అనియు, పెద్దలు శాస్త్రములు బోధించుచున్నారు. అయితే ఆత్మ జిజ్ఞాసులైనవారు యీ మూడు ఆవరణాలు యెట్లు దాటగలరంటే దానికి మన గురుదేవుల సాధనలే మనకు సాక్షి. అవి యెట్లంటేనని (1) మలము గురూపదిష్ట ఆచారణలచే రహితమనియు (2)విక్షేపము ధాన్యాది నియమసాధనలచే రహితమనియు (3) ఆవరణము యిది ఆధ్యాత్మికాజ్ఞాన విచారణలచే రహితమనియు, సద్గురుదేవులగీతాప్రబోధము లలో తెలుచున్నది.

చెల్లి,, అట్లానా.

అక్క,, ఆ. మరేమనుకున్నావు.

రగడ,, రామ రామ - శ్రీరామా రాఘవ
సద్గురుదేవులు - మనమున భ్రాంతి రా
సద్గోష్ఠులాయందు - సాధనల యందు రా
హితమైనదియని - హిందీభాషా రా
ఆయన గురువుల - అనుమతి గొనియు రా
ఓపికతో ఒక - వత్సరంబును రా
హిందీభాషా - హితవుగ నేర్చెను రా

(4)

ప్రజ్ఞావంతుడు – గిరీశ్చంద్రపంత్ రా
విప్పారి చాలా – గాలి తోడుగా రా
సాధుమూర్తికి – స్నేహితుడాయెను రా
సాధనలూ మరి – సాగుచుండెను రా
స్నేహితు లిద్దరు – కలవు రోజున రా
శుభమైనా ఆ – గంగానదిపై రా
పయనమైరి – పడవ పయినా రా
ఆగెను పడవా – అవలి వొడ్డునా రా
తకిటఝుం – తరికిట,,

చెల్లి,, అయితే అప్పుడు ఏమి జరిగినది!

అక్క,, యేమి జరిగెనదా, చెప్పెదా విను. సద్గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ మలయాళస్వాములవారి అనుమతితో కాశీలో హిందీ నేర్చుచుండెను. ఆ సమయమున ప్రజ్ఞావంతుడగు ఒక ఆత్మజ్ఞానసంపన్నుడు గిరీశ్చంద్రపంత్ అను వారు స్నేహితుడాయెను. వీరిరువురు ఒకరికొకరు చేదోడు వాదోడుగా నుండగా ఒకరోజున వీరిరువురు గంగానదిపై ప్రయాణము చేసిరి.

చెల్లె,, ఎందులకు!

అక్క,, అవలివొడ్డున ఒక గ్రామములో అవధూతవృత్తిలో ఒక మహాత్ముడుండెను. ఆయనను దర్శించుటకు.

చెల్లె,, అట్లానా.

అక్క,, అవును.

కన్న,, అయితే మన గురుదేవులకు విద్యపూర్తి అయినదా!

అక్క,, ఆ యిప్పటికి పూర్తి అయినట్లే కాని యిటనుండి అలహాబాదు చెల్లెలు యింటికి ప్రయాణమైరి.

రగడ,, తంధానా తంధాన తంధన
విద్యయందు – ఉత్తీర్ణుడయ్యెను ॥తం
కాశినుండి – శ్రీ గురుదేవులు ॥తం
సద్గురు సోదరి – ఆమె భర్తయు ॥తం
హృషీకేశాది – ఉత్తరయాత్రను ॥తం
భారతయాత్రలు – పరికించియూ ॥తం
సద్గురుదేవులు – సంతోషముతో ఇంటి కెళ్లుచుండె
తంధానా తంధాన దేవనందనాన ॥తం
హరిద్వారము – వారు వెళ్లిరి ॥తం
ఘనముగ వెళ్ళెను – గంగాస్నానముకు ॥తం
తత్స్వరూపము – మనమున దలచి ॥తం
గంగలో స్నానము – ఘనముగా జేసియు ॥తం
నదిలోయున్న – కోటలోని! ॥తం
వెళ్ళెను సద్గురు – వెళ్ళి కూర్చొని ॥తం
ఆ నది యంతయు – ఆనందముతో ॥తం
పలువిధములుగా – పరికించుచుండగ ॥తం
ఆ సమయమున – ఆ సమీపమున ॥తం

గడ్డికుప్పయు - కొట్టుకొచ్చెను ॥తం
తిరిగి వెంటనే - దానిని తీసెను ॥తం
పసుపు కుంకుమతో - పూజించియుండె ॥తం
నాటి శాస్త్రము – నాగరలిపి ॥తం
భావిఫలితము - భగవద్గీతని ॥తం
తీర్థయాత్రలు – పరికించియు ॥తం
సంతోషముతో - మద్దురుదేవులు ఇంటి కెళ్లుచుండె
తందాన–తందాన- దేవనందనాన.

చెల్లి,, అయితే యిప్పుడు చెప్పినది ఏమిటి!

అక్క,, ఏమిటా, మద్దురుదేవులు విద్యయందు ఉత్తీర్ణులై, తమ సోదరి, ఆమె భర్త యీ ముగ్గురు కలసి హృషీకేశాది తీర్థయాత్రలు, భారతయాత్రలు చూచుకుని కడకు హరిద్వారము చేరగా ఆ హరిద్వారములో గంగాస్నానమునకు వెళ్ళి మద్దురుదేవులు స్నానము చేసి నదిలో యున్న బోటులోనికి వెళ్ళి కూర్చుని ఆ నదిని తిలకించుచుండగా ఆ సమయమున ఒక గడ్డికుప్ప కొట్టుకొచ్చెను. మద్దురుదేవులు ఆ గడ్డికుప్పను తీసి చూడగా నాగరలిపిలో ఉన్న భగవద్గీత అను గ్రంథము దొరికెను.

చెల్లి,, అయితే నాగరలిపి యంటే ఏమిటి!

అక్క,, నాగరలిపి అంటే సంస్కృతభాష యందురు.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును. మద్దురుదేవులు బ్రహ్మానందము మేర లేక ఆ భగవద్గీతను చేతిలోనికి తీసుకొని యిదియే నా భావితరులకు ఆదర్శమైన గీతయని భావించి పరి పరయాత్రలు సేవించుచు తిరిగి యింటికేగిరి.

చెల్లి,, అమ్మబాబోయి మద్దురుదేవులు సామాన్యులు గారు అపరశివస్వరూపులు అనుకుంటాను

అక్క,, ఆ, మరేమనుకున్నావు.

చెల్లి,, మరల ఏమి జరిగినది!

అక్క,, యిదుగో విను.

రగడ,, శ్రీరామా – జయ రామ రాఘవా
ఆ తల్లిదండ్రులు - అనుమతి గొనియు శ్రీ
ఏకాదశి - పవిత్రదినమున శ్రీ
ఆనందముతో – ఆనందమోహాన్న శ్రీ
పరిపూర్ణముగా - పరమార్థముకై శ్రీ
వ్యాసాశ్రమమున - ప్రవేశమైరి శ్రీ
శ్రీ మలయాళ – స్వాములవారికి శ్రీ
సాగిలి చేసెను - సాష్టాంగదణ్ణము శ్రీ

చెల్లి,, అయితే యిప్పుడు ఏమి జరిగినది!

అక్క,, ఏమి జరిగినదా విను 1936 సం॥న మే నెల 17తేది ఏకాదశీపవిత్రదినమున మద్దురుదేవులు శ్రీవ్యాసాశ్రమము ప్రవేశించిరి అప్పుడు శ్రీ మలయాళ స్వాములవారు తమ శిష్యరత్నముగు మద్దురుదేవు

లకు మల - విక్షేప - ఆవరణ మూడు దోషములలో మిగిలిన ఆవరణ దోషనివృత్తికై మహావాక్య ఉపదేశము చేయ నిశ్చయించి ఆ మరురోజు అనగా ది. 1౮–5–36 తేది ద్వాదశిరోజు ప్రాతఃకాలమున బ్రహ్మముహూర్తమునందు శ్రీ సద్గురు మలయాళ స్వాములవారు యీ శిష్యరత్నమును స్వయముగా పిలిచి ప్రజ్ఞానం బ్రహ్మయిత్యాది మహావాక్యములు ఉపదేశించిరి. ఆ జ్ఞానోపదేశముచే, ఆవరణ దోషమున్ను పటాపంచలైనది.

రగడ,, భళానంటి భాయి సోదరి, మేలు భళానోయి సహోదరి,

శ్రీ వ్యాసాశ్రమమున – చివరనా సై
చిట్టడవిలో – చివరనా సై
ఏకాంతంబని – మెంచియూ సై
ధ్యానగుహ – దాని పేరుయూ సై
వజ్రితముగ – ఒక పూటయూ సై
వడపప్పు – పచ్చికొబ్బరియూ సై
మహావాక్యములు – మననమూ సై
ధ్యానధారణలు చేయుచు సై
ప్రార్థనా – పారాయణలూ సై

సమిష్టిగా తా – సల్పుచూ సై
వేదమందు – వేదభావమాల సై
భక్తులకు – బోధ చేయుచూ సై
భళానంటి భాయి సోదరీ.

చెల్లి,, అయితే సద్గురుదేవులు ఆశ్రమమందు ఏమి చేయుచున్నారనావు !

అక్క,, యిదుగో విను. శ్రీ వ్యాసాశ్రమమున చివర భాగమున ఏకాంతం బనిమెంచి గుహ నిర్మించుకొని దాని పేరు ధ్యానగుహ యనిరి. యిది యిట్లుండగా సద్గురుదేవులు రోజు కొకసారి మాత్రమే పచ్చి కొబ్బరి వడపప్పులను ఆహారముగా తీసుకొనుచూ కాలము గడపుచూ అదియు మితముగానే తీసుకొనుచూ మరల మహావాక్య విచారణ మననము చేయుచు ధ్యానధారణలు యోగాభ్యాసము సల్పుచూ నిత్యము ప్రాతఃకాలమున సమిష్టిగా గీతా పారాయణ ప్రార్థనలు అచ్చటయున్న భక్తులకు తామే ముందుగా బోధించుచూ సాయంకాలమున యోగవాసిష్ఠము రామాయణము చదివి బోధించుచుండెడివారట.

చెల్లి,, అహా యెంత వైభవముగా యున్నది.

అక్క,, ఆ మాటేమనుకున్నావు. యిది యిట్లుండగా వారి ధ్యానగుహయందు

శ్లో॥ ఆయుషః క్షణ ఏకోపి - సర్వరత్నైర్నలభ్యతే
నీయతే తద్వృథాయేన - ప్రమాదఃసుమహానహో
అని పెద్ద అక్షరములలో వ్రాసినారట.

చెల్లి,, అయితే దీనికి అర్థము

అక్క,, కాలము యొక్క విలువను ఆయువు యొక్క పరిమితిని తెలుసుకుని కాలమును వ్యర్థము చేయరాదని

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును

రగడ,, తందానా — తందాన తంధన

ఒకరోజున - ఒక్క సంఘటన ।తం
ముద్దుల దేవుళ్ళు - రూమూ వద్దనే ।తం
పందిరి క్రింద - అరుగుపైనా ।తం
స్వామీజీయు - శయనించారు ॥తం
స్వామీజీ - స్వప్నమందున ॥తం
పందిరిపైన - శిరసుకు నేరుగ ॥తం
స్వామి గ్రహించెను - సర్పమున్నట్లు ॥తం
ముద్దుల వెంటనే - మేలుకొనగా ॥తం
సర్పము బడెను - స్వామి ప్రక్కపై ॥తం
వెంటనే స్వామి - క్యాటరి వేయగ ॥తం
చరచర కదలి - పారిపోయె పాము ॥తం
తంధానా - అహొయ్య - తందాన - దేవనందనానా

చెల్లి,, అమ్మబాబో పాము స్వామీజీ ప్రక్కపైన పడినది అన్నావు గదా!

అక్క, అవును. పాము స్వామీజీ ప్రక్కపై పడి కదలిపోవుటచూచి, స్వామీజీ ఏమంటున్నారో విన్నావా. ఇది యంతయు దైవలీల గీత ౯-అ-౨౨ శ్లోకమున చివర పదమున అన్న భగవత్ ప్రతిజ్ఞ కిదియే నిదర్శనము.

శ్లో॥ యోగక్షేమం వహామ్యహం
కాన దైవముపై భారము వేసిన మన భారము నా దేవదేవుడే వహించును. అదియును గాక గీత ౯-అ-౩౧-శ్లో.

శ్లో॥ నమే భక్తః ప్రణశ్యతి
అని భగవానుని అభయవాణి గదా. మన స్వామీజీ యెంత దయార్ద్రహృదయులో యెంత ఉదారస్వభావులో చూడు. ఈ పాముయేకాక ప్రతి విషజంతువును చంపకుండా వాటినిపట్టి దూరముగా వదలి పెట్టెడివారట. ఇదియునుగాక మలయాళీ స్వాములవారిని పెద్దస్వాములు అనియు, ముద్దుల దేవులను చిన్నస్వామి యనియు, ఆనందస్వామి యనియు పిలుచుచుండిరి

చెల్లి,, అయితే మన స్వామీజీ సామాన్యులా గారన్న మాట.

అన్న,, ఆ మాటే మనకున్నావు

చెల్లి,, భగవంతుని ధ్యాయి సోదరి, మరి భగవానోయి సహోదరి

శ్రీ వ్యాసాశ్రమమున - స్వామియూ [illegible] సై
శ్రీ వసాధనల — చేరనూ సై
ఆకలి దప్పులకు — అదలక సై
స్వల్పాహారము చేరనూ సై
పెద్దలా ప్రో - ద్బలమున సై
వ తెను మద్దుత - పాలనూ శ్లో-18-అ-౬ తికే సై
వాక్కును మితముగ జ్ఞానమూర్తి ధ్యాన సై
భగవంతుని [illegible] సహోదరి - మరి భగవానో యువ సహోదరి

చెల్లి,, అయితే స్వామీజీ సాధనలు 1942 నుండి మరొక రకముగా చెప్పుచున్నావే!

అన్న,, అవును [illegible] నిరాహారాదులచే స్వామీజీ శరీరము బాలగా కృశించినది. సాధనలు [illegible] సాగుచుండెను. అప్పుడు శ్రీ మలయాళ స్వాములవారు [illegible] లపై రెండు బిళ్ల పాలను వాడినారట. ఇట్లు నా మహా

శ్లో॥ యోగస్య ప్రథమం ద్వారం [illegible]
[illegible] అపరిగ్రహః
శ్లో॥ [illegible] శ్రీ సముచ్చేత ఛందనాత్
అను సూక్తి రీతిగా యోగాభ్యాసులకు వలయు
సాధనలు స్వల్ప అపక్వాహారము ఏకాంతము
మౌనముచే జితేంద్రియులై గీత 18-అ-52-శ్లో.

శ్లో॥ వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః

అను గీతా వాక్యరీతి శ్రీ వ్యాసాశ్రమ గురుసన్నిధి యందు 12 సంవత్సరంబులు శ్రవణ, మనన, నిధి ధ్యాసములతో ధ్యాననిష్ఠయందు ఉండి, బహ్యాకార వృత్తిరొంది ఆప్త [illegible] వృత్తిరహితులై ఆనందముగా యుండగా స్వామీజీ, గురుదేవులు తమ ఉత్తమ అధర్మ [illegible] తమ పవిత్ర హస్తములతో సన్న్యాస మివ్వ నిశ్చయించిరి. ఆ అమృతవాక్కు వినగానే మన స్వామీజీ ఆనందములో ఉప్పొంగి సన్న్యాస మిచ్చు ఆ శుభసమయము యెప్పుడా యని చూచుచుండిరి. [illegible] వ్యాసాశ్రమ సన్న్యాసవిధి యెట్లాంటిదో [illegible] - ఉత్తరం -

చెల్లి,, ఏది కాస్త తెల్పు

అక్క,, కఠోపనిషత్తు-పతంజలి యోగశాస్త్రము భగవద్గీత యీ మూడింటిని కంఠస్థము చేసినవారికే సన్యాసము అని శ్రీ వ్యాసాశ్రమవిధి. కాని, మన స్వామీజీపట్ల ఆ విషయం చర్చకే రాలేదు. ఎందు కనగా వీరికి అవి చిన్ననాటనే కంఠస్థమయినవి.

చెల్లి,, అట్లనా. అమ్మబాబో- సన్యాసమంటే కాషాయ వస్త్రములు కట్టుట అనుకుంటున్నాను.

అక్క,, కాదు కాదు. యిక స్వామీజీ సన్యాస (తురీయాశ్రమ) స్వీకారమును గురించి విను ది. 29-6-1947 నుండి ది 8-7-1947 వరకు (అనగా సర్వజిన్నామ సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశి ఆదివారమునుండి పౌర్ణమి గురువారము వరకు) పంచాహ్నిక విధానమున సద్గురుదేవులు సన్యాస స్వీకారము జరిగెను.

చెల్లి,, అయితే స్వామీజీ సన్న్యాస స్వీకారముయొక్క వైభవము మరియొకసారి వినిపించు.

రగడ,, తందానా-తందాన-తందన

దేశమందు - నలుమూలలనుండి ||తం||
భక్తులు జ్ఞానులు - బయలుదేరెను ||తం||
వచ్చెను - భక్తులు - శ్రోతలు వచ్చెను ||తం||

పండిత సభలో - భక్తులు జ్ఞానులు ||తం||
ఎంతో వైభవం - ఘనవేడుకతో ||తం||
ఘనముగ యుండెను - కన్నుల పండుగ ||తం||
సన్యాస స్వీకరణ - మహోత్సవంబు ||తం||
కనివిని యెరుగని పండితసభలో - ఘనముగ జరిగెను
తందానా-తందాన-దేవనందనాన

చెల్లి,, ఏదేది మళ్ళీ వినిపించు.

అక్క,, యిదుగో విను దేశము నాలుగు మూలలనుండి భక్తులు, జ్ఞానులు, యింకా కొందరు పండితులు వచ్చిరి. వేదసమ్మతముగా హోమములు, వేదసభలు ఎంతో వైభవముగా ప్రజలు కనివిని యెరుగని విధముగా జరిగినవి.

చెల్లి,, తరువాత ఏమి జరిగినది!

రగడ,, తందానా - తందాన - తందన

శిష్యుడు గుర్వాజ్ఞ - శిరసావహించి
శ్రీ కాళహస్తి - దక్షిణకాశి
సర్వత్యాగియై - సన్న్యాసులతో ||తం||
బ్రహ్మముహూర్తాన - బయలుదేరెను ||తం||
స్నానము చేసెను - సువర్ణముఖిలో ||తం||
జ్ఞేయస్వరూపుడు - జ్ఞానప్రసూనాంబని ||తం||

౧౯౹ విశ్వేస్వరూపా — [illegible] ౹౬౦
౧౯౹ దర్శనము [illegible] ౹౬౦
౧౯౹ [illegible] — దేవసదనవానన [illegible]

శిష్యు॥ స్వామీజీ [illegible] ప్రత్యక్షమును జరిగి [illegible]

అర్థు॥ తొండరండుకు [illegible] ఈ రెండవరోజున ఉదయము 9 గం ౩౦ ని॥ నుండి ౧౦ గం ౨౦ ని॥ శ్లోపల [illegible] అనందమూర్తిగారు (అనగా మద్దూరు [illegible] దేవులు) శ్రీ [illegible] స్వాములవారు యతులు, పండితులు, [illegible] కులుగల సభకు ప్రదక్షిణ నమస్కారము లొనర్చి సభామధ్యమున తన మాతృదేవి గారికి సాష్టాంగవందన మాచరించి మాతృదేవిని మన స్వామీజీ యెలా అడుగుచున్నారో విను.

శ్లో॥ మాతః సన్న్యస్తు మిచ్ఛామి దేవ్యనుజ్ఞ [illegible]
[illegible] — [illegible] — [illegible]
సన్న్యాసిస్త్రే [illegible]
అని సన్న్యాస [illegible] శ్రీ

శిష్యు॥ అయితే [illegible] మాతృదేవి [illegible]

అర్థు॥ మాతృదేవి [illegible] తెల్పుచున్నారు.

శ్లో॥ సాధు [illegible]
౧౯౹ [illegible]

శ్లో॥ [illegible] కాంక్ష [illegible] మేవచ
పితౄన్ దేవాంస్తథా [illegible]
[illegible] — [illegible] బుధే

అనుచు పుత్రుని [illegible] స్వీకరించు నా యనుమతి [illegible] యనుమతిని హృదయ పూర్వకముగా మహానందముతో నొసగుచున్నాను. అని అనుమతి నొసంగిరి. [illegible] రెండవ రోజుది. ఇక మూడవరోజు యీ రోజున శ్రీ మల [illegible] స్వాములవారు గణపతి విఘ్న పర్తి దేవతా పూజ నవగ్రహపూజ హోమము స్వామిచే జరిపించిరి. పిమ్మట అష్టనాంది ముఖ్య కార్యములు చేయబడెను. యీ ఘట్టముతో [illegible] దేవ, పితృ, మను ష్యాది సంబంధ [illegible] ములనుండి విముక్తి సిద్ధింప కర్మకాండయొక్క తుదిఘట్టమును పూర్తియైనది.

కనుక యిక వీరికి కర్మకాండతో అవసరము లేదు. యిక [illegible] యెలా జరుగుచున్నదో వినా?

రగడ॥ [illegible]
శ్రీ [illegible]
[illegible]
[illegible]
[illegible]

బ్రహ్మముహూ - ర్తంబునా సై
విరజాహోమము - జేసిరి సై
సద్గురు - యతిపుంగవుల్ సై
భక్తులు - మంత్రోచ్ఛారణతో సై
మంగళ - వాయిద్యంబులూ సై
మారు మ్రోగు - చుండెనూ సై
ఆశ్రమమందరి - కొలనుకూ సై
సద్గురుదేవులకు - సాగిమ్రొక్కి సై
సన్యాస సంకల్పమూ సై
సావిత్రి - ప్రవేశమూ సై
నాభి ప్రమాణ - జలమునా సై
సద్గురు నిలచెను ప్రాఙ్ముఖుండై సై
భళానంటిరోయి సోదరీ - మేల్ భళానోయి సహోదరి

చెల్లి,, ఏదీ మళ్ళీ చెప్పు

అక్క,, ఆ నాలుగవ రోజంతయూ మౌన ఉపవాసముండి వేదసమ్మతముగా మంత్రపురశ్చరణము చేసిరి. ఇక అయిదవరోజున బ్రహ్మ ముహూర్తమున శాస్త్రయుక్తముగా విరజాహోమము చేయించి గురువు, యతులు, భక్తులు మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యములతో వెంటరాగా ఆశ్రమములో వున్న

తామరకొలనుకు వెళ్ళి గురుదేవులకు సాగిమ్రొక్కి సద్గురుదేవులు సన్న్యాస సంకల్పము మొదలగు ధర్మములతో నాభిప్రమాణమున జలములో నిలచెను.

చెల్లి,, అట్లనా.

అక్క,, అవును.

చెల్లి,, అనంతరము!

అక్క,, ఇదుగో విను.

రగడ,, తంధానా - తందాన - తంధర

గురుముఖతనుండి - గాయత్రి మంత్రము ।తం
గాయత్రినీ - వ్యాహృతులందు ।తం
వ్యాహృతులనూ - ప్రణవమునందు ।తం
ప్రవేశ మొసర్చి - పిమ్మట గురువులూ ।తం
ప్రణవరూపునిగ - పరమాత్మధ్యానము ।తం
నుపాసించెనూ - పరమాత్మ తానుగ ।తం
ఊర్ధ్వబాహువై - యుండియు తాను ।తం
యీషణత్రయ - విముక్తుడ ।తం
అయితినని - చేతితో తాను—జలమును ।తం
విడచెనూ తంధానా—తంధాన—దేవనందనాన
కౌపీన - కాషాయవస్త్రము ।తం
కమండలంబు - యోగదండము ।తం

స్వహస్తములతో వాని నివ్వగా ।తం
తా గ్రహించియూ - ధరియించెనుగా ।తం।
ఆ శ్రమ ఆ సభ - వేదిక యొద్ద ।తం।
శ్రీ మలయాళ - స్వాములవారు ॥తం
పుష్పజలపూర్ణ - పూజితశంఖము ॥తం
ద్వాదశ ప్రణవ - మంత్రములాతో ॥తం
వభిమంత్రించి - శిరముపైన ॥తం
తిన హస్తమును - నిల్పి దర్భలతో ॥తం
ఓం బ్రహ్మశాంతిః - విష్ణుః శాంతిః . ॥తం
రుద్రశాంతియు - శాంతి మంత్రములు ॥తం
వభిషేకించె - శిరమున గురువు ॥తం
శిష్య హృదయమున - హస్తము నిల్పి
హృదయాలంబన - మొనర్చి ॥తం
శిష్యుని కుడిచెవులో - చెప్పి
తింధానా-తంధాన-తందన

చెల్లి,, అయితే యిప్పుడు చెప్పినదంతా ఏమిటి !

అక్క,, ఏమిటా · మద్గురుదేవులు గురుముఖమునుండి గాయత్రి మంత్రముయొక్క తురీయ పాదమును గ్రహించి గాయత్రిని, వ్యాహృతు లందును వ్యాహృతులను ప్రణవ మందును ప్రవేశ మొనర్చి పిమ్మట ప్రణవమయ రూపునిగ పరమా

త్మను ధ్యానించి అపరమూర్త్యయే తానుగ నుపాసించెను. తరువాత నూర్ధ్వబాహులై యావత్ప్రయుక్తుడనైతినని చేతితో జలమును విడచెను. తరువాత గురుదేవులు శిష్యులైన మద్గురుదేవులకు కౌపీన - కాషాయవస్త్ర-కమండల యోగదండములు యిచ్చి యింకా వేదసమ్మతమైన ద్వాదశ ప్రణవమంత్రములతో శంఖజలము వభిమంత్రించి దర్భలతో శంఖజలమును బ్రహ్మ, విష్ణు, రుద్రశాంతియుతములగు మంత్రములతో శిష్యుని శిరమున వభిషేకించి, తమ హస్తమును శిష్యుని హృదయమున నిల్పి హృదయాలంబన మొనర్చి కుడిచెవిలో వేదరహస్యము తెల్పిరట.

చెల్లి,, అయితే కుడిచెవిలో తెల్పినదేమిటి అక్కా !

అక్క,, ఏమిటా నిర్వికల్పసమాధిని వలయు బ్రహ్మోపదేశమట. అనంతరము సాంప్రదాయరీతి ఆనందగిరియను నామమిడి బ్రహ్మవిద్యను లోకమున ప్రచారము చేయవలెను అను తమ ఆశయము సదా జ్ఞప్తి యుండుటకు విద్యాప్రకాశ అనుదానిని ముందిడి విద్యాప్రకాశానందగిరి అని నామకరణ మొనర్చి గురుదేవులగు అసంగానందగిరి యను శ్రీమలయాళ స్వాములవారు వారిని (విద్యాప్రకాశానందగిరిని)

ఆసనముపై కూర్చుండజేసి పుష్పమాలాలంకృతుని జేసి నమస్కారము చేసిరట. అంతట గురుదేవులు వారికి మఠస్థాపన మొనర్చుట, సన్న్యాసము యిచ్చుట ఉపదేశముల నొసగుట మొదలగు సర్వాధికారములను ఆ సభయందు యిచ్చిరట. అప్పుడు సద్గురుదేవులు తమ గురుదేవునకు భక్తి పురస్సరముగా సాష్టాంగవందన మాచరించి పాద పూజ చేసి తమ కృతజ్ఞతను వెల్లడించిరట. పిదప గురుదేవులు యోగపట్టము నిచ్చుటతో సన్న్యాస క్రతువు సమాప్తమాయెను. యిది యిట్లుండ శ్రీ మలయాళస్వాములవారి సన్న్యాస స్వీకార సందర్భమున వారికి సన్న్యాస మొసంగిన శ్రీ శంకరానంద స్వాములవారు తమ స్వహస్తములతో తయారుచేసిన కమండలమును వారికి నొసంగిరట. దానిని సద్గురుదేవులు సన్న్యాస దీక్షా సమయమున ఆ కమండలము చరిత్రను చెప్పి మా గురువుగారు యిచ్చిన దీనిని మీకు యిచ్చుచున్నాను అని చెప్పి శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు సద్గురుదేవుల కిచ్చిరట. యిది పరంపరకు ముఖ్య చిహ్నమని సద్గురుదేవులు జాగ్రత్తపరచియుంచినారట.

రగడ,, తందానా-తందాన-తందన

యిట్లు కొంతకాల - మిట్లు జరుగగా ॥తం
సద్గురుదేవుల - మనమున కల్పన ॥తం
ఆశ్రమమును - స్థాపించాలని ॥తం
దగ్గరనున్న - దక్షిణకాశీ ॥తం
శ్రీ కాళహస్తి - సువర్ణముఖినా ॥తర
శ్రీశుకబ్రహ్మ - ఆశ్రమంబును ॥తం
ఆశ్రమమును — స్థాపించేను - సద్గురు
ఆశయమునన్ - తందాన-తందాన-తందన

చెల్లి,, అయితే సద్గురుదేవులు శ్రీశుకబ్రహ్మ ఆశ్రమమును యెప్పుడు స్థాపించిరంటివి !

అక్క,, యెప్పుడా 1950 సంవత్సరమున జనవరి 30 తారీకున విరోధినామ సంవత్సర మాఘ శుద్ధ విదియ రోజున ప్రాతఃకాలము 4½ గంటలకు శ్రీవారి గురుదేవులగు శ్రీశ్రీ మలయాళ స్వాములవారు తమ అమృత హస్తములతో ఆశ్రమ ప్రారంభోత్సవము చేసిరి. యిపుడక్కడ భక్తుల సహాకారముచే పూజా మందిరము భోజనశాల అతిథుల మందిరములు బీదలకు ఉచిత వైద్యశాల మొదలైనవి గలిగి సకల సౌకర్యములతో గూడి సదా భక్తజనులతో కళకళలాడుచుండును. ఇది యిట్లుయుండగా సద్గురుదేవు

లకు హరిద్వారములో నదిలో దొరికిన నాగరలిపి అనగా సంస్కృతభాషలోనున్న భగవద్గీతను ప్రచారము చేయుట తన జీవితాశయముగా భావించి దేశము నలుమూలలలో ఒక రోజుకు ఒక అధ్యాయము చొప్పున 18 రోజులు ఒక్కొక్క ప్రాంతములో గీతా యజ్ఞము చేయుచూ, పండిత పామరులకు తెలియునట్లుగా సరళమైన బోధచేయుచున్నారు

చెల్లి,, అట్లానా !

అక్క,, అవును

చెల్లి,, ఆ ప్రదేశము లెవ్వియో కాస్త వివరించు.

అక్క,, ఇదిగో విను.

రగడ,, భళావంటి భాయి – సోదరీ – మేల్ భళానోయి
సహోదరి

బెంగుళూరు – మైసూరుయూ సై
కోలారూయు – కొళ్లేగాల్ సై
భద్రపూరు – మద్రాసుయూ సై
చిత్తూరు – బళ్ళారియూ సై
ప్రొద్దుటూరు – నెల్లూరుయూ
విజయవాడ తెనాలియూ సై సై
గుంటూరు – నరసరావుపేటయూ సై

బందరు – ఏలూరుయూ సై
కాకినాడ – విజయనగరమూ సై
హైదరబాదు – వెళ్ళిరి భళావంటి సై
విశాఖపట్నం – వెళ్లిరి సై
నూజివీడుయును – పూరిలో సై
గీతాయజ్ఞము – జరిగెను సై
పరిపరి బహు – ప్రజలకు సై
గీత ప్రభోధలు – చేసిరి సై
హృదయజ్యోతి – వెల్గించారా–
భళావంటి భాయి సోదరి – మేల్ భళానోయి
సహోదరి

చెల్లి,, అయితే యిన్ని ప్రదేశాలలో యిన్ని కాలూకాలలా సద్గురుదేవులు గీతాయజ్ఞముచేసి బోధలు చేశారన్నమాట.

అక్క,, ఆ మరేమనుకున్నావు.

చెల్లి,, అయితే అక్కా యీ స్వామిజీ, జీవిత చరిత్ర వారి సాధనలు, యింకా గ్రంధ రచనలు గీతాయజ్ఞములు, బోధప్రచారములు యివి అన్నియూ నీకు యెట్లు తెలుసును !

అక్క,, ఎట్లు తెలుసునా విను మన స్వామీజీ యిట్లు గీతాయజ్ఞములు, బోధ ప్రచారములు దేశము నలు

మూలలా చేయుట మన నూజివీడు పురపౌరులు తెల్సుకొని గీతా యజ్ఞము మన గ్రామమున చేసిన బాగుండునని కుతూహలచిత్తులై స్వామీజీకి తమ అభిప్రాయమును తెలియజేసి వారిని ఆహ్వానించగా దానికి స్వామీజీ సరేననిరి. మద్గురుదేవులు నూజివీడులో గీతాయజ్ఞము చేయుచూ ది. 28-1-71 నుండి ది. 11-2-71 వరకు జరిగిన యీ గీతా యజ్ఞము 60 గీతా యజ్ఞము అని తెలియజేసిరి. ఆ యజ్ఞములో మద్గురుదేవులు బోధలు పండితులకే కాక పామరులకు కూడ అర్థమగు రీతిగా నుండి ఆత్మతేజమును తెలుసుకొను మనోనేత్రములు తెరువగల గీతామృతమును వర్షింపచేసివి యీ అధ్యాత్మిక ప్రబోధలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకర్షించెడివి. యీ ఆధ్యాత్మిక విజ్ఞానబోధ యెట్లు చేసెడివారనగా యీ 18 రోజులు ఉదయం రోజుకొక అధ్యాయం గీతా పారాయణ పఠికులెల్లరతో చేయించెడివారు.

చెల్లి,, అయితే అక్కడ పారాయణ చేయించెడివా రెవరంటివి?

అక్క,, ఎవరా యిదుగో విను చెప్తాను.

రగడ,, తంధానా – తంధాన – తంధన.

సాధుమూర్తికి – సచ్ఛిష్యుండు ||తం
విజ్ఞానమయుండు – సాధువు యీశ్వర్ |తం
ప్రాతఃకాల – ప్రార్థనలందు |తం
పఠికులతోను – సమిష్టిగాను |తం
ప్రార్థనా – పారాయణలందు |తం
భక్తులతోను – పలికించుచునూ |తం
ఆత్మీయుండు – ఆ యీశ్వర్ |తం
ఆధ్యాత్మిక – ఆసోదరుండు |తం
ఆశ్రమా – అభివృద్ధికొరకై
సంపాదక – సోదరుండు |తం
శాంతియుతుడు – సత్యవాది |తం
సంగరహితుడా – సాధుసేవకుండూ |తం
తంధానా – తంధాన – తంధన.

చెల్లి,, అయితే అక్కా వీరు ఎవరంటివి!

అక్క,, ఎవరా యీయన స్వామీజీ ప్రియ శిష్యులైన యీశ్వర్ స్వామీజీ అడుగుజాడలలో అణకువగా వెలగుచు గురుసేవయందు వినమ్రతగా మెలగుచు స్వామీజీచే జరుగు గీతా యజ్ఞములలో పవిత్రమైన భగద్వాణి యగు యీ భగవద్గీతను తాను ముందు

పఠించి తరువాత ఆత్మజిజ్ఞాసులైన సోదర, సోదరీ మణులచే పఠింపజేయుచుండును. యిది యిట్లుండగా గీతాపారాయణ అనంతరము సద్గురుదేవులు భక్తులకు యోగవాసిష్ఠము బోధించెడివారు అట్టి సమయమున నా మనంబున సప్తగురువులలో కడవారగు కారణ పరమగురువు అను దానికి సరియగువారు వీరే యని తన్మయమొంది నా అభిప్రాయము గురుదేవులకు తెలియపరచగా పరమ దయాళువులగు గురుదేవులు ద్విజత్వమును ప్రసాదించిరి. అదియునుగాక సద్గురుదేవులు శిష్యులగు ఆత్మీయసోదరులగు బ్రహ్మచారి గోపాల్‌గారు రచించిన సద్గురుదేవుల జీవితచరిత్రను చదుగాన సద్గురుదేవుల అనుగ్రహమున యీచరిత్ర తెసులు కవి చెప్పడమైనది.

చెల్లి,, అట్లానా. తరువాత

అక్క,, యిదుగో విను.

రగడ,, తంధానా-తంధాన-తంధన

శుకబ్రహ్మశ్రీమ - శుకమానీంద్ర ।తం
అసంగావందుకు - అతిప్రియశిష్యులు ।తం
వేదాంతమును - యోగవాసిష్ఠము ।తం

గీత ప్రబోధలు — చేయు సద్గురు ।తం
వేదఅనుష్ఠాన - వేదాంతభేరి ।తం
మాసపత్రికా - వ్యవస్థాపకులు ।తం
పరమహంస - పరివ్రాజకాచార్య ।తం
ఆంధ్రదేశమున - అన్ని ప్రాంతములు ।తం
గీత ప్రబోధలు - త్యాగి తత్వములు ।తం
సాటి చేయుచు నాటి - సద్గురుదేవా ॥తం
యాత్రైయున - గీతాయజ్ఞము ॥తం
నుజవిటిపుర - గీతాయజ్ఞమే ॥తం
హృదయజ్యోతియై వెలిగెను సద్గురు ॥తం
కర్మరహితముకు - కారణమువగి ॥తం
సద్గురుదేవా - మరి దాసోహము ॥తం
ధరలోయాదర - దాసులమయ్యా ॥తం
పతి సుతులందరు -పావనమనియు ॥తం
నీ కల్పనచే - నీ చరిత్రము ॥తం
వినయముగా - సద్గురుదేవులకు - యీకృతి సర్పింతు
తంధానా — తంధాన - తంధన

చెల్లి,, అక్కా పూరికే స్వామి జీవితకథ నీకు తెలిస్తే చెప్పు అన్నా కాని యింత కథ ఉన్నదని అనుకోలేదు. యీ దివ్యమైన కథ శ్రవణముచే నేనెంతో ధన్యురాలను.

(పాట) ఏరువాకా అను మాదిరి

మోక్షద్వారము చేరాలంటే - మాని స్వరూపం
చూడాలంటే - దేహము ముక్తి బొందాలంటే
శుక బ్రహ్మాశ్రమం చూడాలోయ్ - జీవ - ఓ జీవా

(1) మానసేంద్రియమును మనోయోగమని - బుద్ధేం
ద్రియమును సదుపదేశమని - చిత్తహంకారము
ను చలనరహితమని-సంకల్పానికి స్వస్తి చెప్పుచు ||శు||

(2) కామక్రోధముల కారడవుల - లోభమోహ
పైశాచికములను - మదమాత్సర్య మనెడు
పులులను - భక్తిగొడ్డలితో ఛేదించుచును. ||శు||

(3) కలలో సిరులను కన్పలగనిన కోటీశ్వరులము
కాలేమయ్యా తులసిపూసలను మెడలో దాల్చి
కరమున చిరుతల భజనలు జేయుచు ||శు||

(4) అంతా నాదని అశలేల అంతో యింతో యింత
కు మెంతో - అంతరంగమున విద్యానందుని
అడిగి తెలుసుకో సత్యం తెలుసుకో ||శు ఓ||
మోక్షద్వారం చేరాలంటే

చెల్లి,, నీవు చెప్పినదంతా నిజమే అక్కా- యీ రోజ
యెంత పుణ్యకథా శ్రవణము.

అక్క,, ఆ ఆనందముతో స్వామికి హారతి యిద్దామా!

చెల్లి,, అలాగే.

పాట

మంగళహారతి - జయజయ శ్రీరామా అను మాదిరి

జయజయ మంగళము - మునివరా శుభకర
మంగళము ||జ||

(1) నైష్ఠిక బ్రహ్మచర్యవ్రతమును భూని- యిహమా ని
త్యమని యెరుకపరచిన ||జయ జయ||

(2) త్రిగుణాతీత - త్రిభువననేత - కామసంకల్ప
వివర్జితాయ ||జయ||

(3) చలనారహిత - అచలస్వరూపా - శాంతస్వభావ
చైతన్యరూపా ||జయ||

(4) యమానియమా - ఆసనప్రాణా యామమునకు
శుభకరమంగళము ||జయ||

(5) ప్రత్యాహారము - దవిలిన తంద్రి - ధారణ కావల
ధ్యానపరాయణ ||జయ||

(6) మాయే వుదకము మనసే వస్త్రము- బుద్ధే పుష్పము
జ్ఞానమే హారతి ||జయ||

(7) ధారుణి మలయాళ దేశకు కృపచే - శుకబ్రహ్మాశ్రం
విద్యాప్రకాశ ||జయ||

శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి

అష్టోత్తర — శతనామావళి

ఓం ప్రణవస్వరూపాయ నమః
ఓం ఆనందనిలయాయ నమః
ఓం నిరాకారాయ నమః
ఓం విద్యాప్రకాశాయ నమః
ఓం ఆనందగిరయే నమః
ఓం శుకబ్రహ్మాశ్రమస్థాపకాయ నమః
ఓం అసంగానందాయ శిష్యాయ నమః
ఓం గీతామృతాయ నమః
ఓం గీతామకరంద రచయిత్రే నమః
ఓం ఇంద్రియాతీతాయ నమః
ఓం నిస్సంగాయ నమః
ఓం మందస్మితవదనారవిందాయ నమః
ఓం ఇహరాగ వర్జితాయ నమః
ఓం వేదవేద్యాయ నమః

ఓం ఏకాంతప్రియాయ నమః
ఓం అజ్ఞానప్రాబుదయ భాస్కరాయ నమః
ఓం అఖండతేజాయ నమః
ఓం అద్భుత చరితాయ నమః
ఓం అతీతాయ నమః
ఓం మహానుభావాయ నమః
ఓం గీతాయజ్ఞ స్థాపకాయ నమః
ఓం భువనత్రయాతీతాయనమః
ఓం త్రిగుణ వర్జితాయ నమః
ఓం శాంతస్వరూపాయ నమః
ఓం స్థితప్రజ్ఞాలక్షణాయ నమః
ఓం లోకహితాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం భక్తజనప్రియాయ నమః
ఓం ఆనందస్వరూపాయ నమః
ఓం దారుణ సంసారభయ నాశకాయ నమః
ఓం సనాతన వేదాంతాయ నమః
ఓం జ్ఞానసభాధ్యక్షాయ నమః
ఓం నిగ్రహాయ నమః

ఓం అనుగ్రహాయ నమః
ఓం పరిపూర్ణాయ నమః
ఓం అచంచలాయ నమః
ఓం ఆత్మసన్యాసినే నమః
ఓం శ్రీమత్ పరమహంసాయ నమః
ఓం లోకసంచారిణే నమః
ఓం సాత్వికాయ నమః
ఓం సర్వాత్మనే నమః
ఓం యోగాచార్యాయ నమః
ఓం అప్రమేయాయ నమః
ఓం పరమ పురుషాయ నమః
ఓం ఆపద్బాంధవాయ నమః
ఓం అనాథరక్షకాయ నమః
ఓం దయామయాయ నమః
ఓం జరామరణ వర్జితాయ నమః
ఓం అవమాన వర్జితాయ నమః
ఓం పండితాయ నమః
ఓం బంధమోచకాయ నమః
ఓం శుద్ధమానసాయ నమః
ఓం నిరాడంబరాయ నమః

ఓం ధర్మసంస్థాపకాయ నమః
ఓం లోకోరాధ్యాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం జ్ఞానప్రదాయినే నమః
ఓం నిరభిమానాయ నమః
ఓం ముక్తిప్రదాయ నమః
ఓం శరణాగతవత్సలాయ నమః
ఓం సత్యసంకల్పాయ నమః
ఓం సర్వభూతనిలయాయ నమః
ఓం లోకహితాయ నమః
ఓం జితేంద్రియాయ నమః
ఓం భవతరణాయ నమః
ఓం కాషాయాంబరధరాయ నమః
ఓం ఉపదేశకరాయ నమః
ఓం మునివంద్యాయ నమః
ఓం షోడశకళాతీతాయ నమః
ఓం సంకల్ప వికల్ప రహితాయ నమః
ఓం మహాత్మనే నమః
ఓం జ్ఞాననేత్రాయ నమః

ఓం ఆనందాత్మనే నమః
ఓం తత్త్వబోధకాయ నమః
ఓం నిర్మోహాయ నమః
ఓం జీవకారుణ్యాయ నమః
ఓం గీతాప్రచారాయ నమః
ఓం శుకాయ నమః
ఓం శుద్ధసంకల్పాయ నమః
ఓం నిరహంకారాయ నమః
ఓం ప్రేమస్వరూపాయ నమః
ఓం సమిష్టితత్త్వాయ నమః
ఓం వ్యష్టితత్త్వరహితాయ నమః
ఓం నిస్వార్థాయ నమః
ఓం అఖండతత్త్వాయ నమః
ఓం కామరహితాయ నమః
ఓం అభేదదర్శినే నమః
ఓం సాక్షికాయ నమః
ఓం అభయాయ నమః
ఓం పుణ్యాయ నమః
ఓం విషయవర్జితాయ నమః

ఓం విరాగమూర్తయే నమః
ఓం మననశీలాయ నమః
ఓం జ్ఞానయోగినే నమః
ఓం భక్తియోగినే నమః
ఓం ధ్యానయోగినే నమః
ఓం కర్మయోగినే నమః
ఓం ఋషిరూపాయ నమః
ఓం పరమహంస స్వరూపాయ నమః
ఓం షట్చక్రసంచారిణే నమః
ఓం త్రిపుటిరహితాయ నమః
ఓం నిర్గుణాయ నమః
ఓం ఓంకారాయ నమః
ఓం ప్రణవార్థాయ నమః
ఓం తుర్యాతీతాయ నమః
ఓం సహస్రార నిలయాయ నమః
ఓం నిత్యారాధ్య దైవస్వరూపాయ నమః
ఓం అస్మత్ గురవే నమః

అష్టోత్తర శతనామావళీ సంపూర్ణము

శ్లో॥ ఓం॥ మంగళమ్ - గురుదేవాయ
భవదుఃఖాపహారిణే
సద్గురు విద్యా ప్రకాశాయ
ముక్తి ధాత్రేషు మంగళమ్

శ్లో॥ ఓం॥ ఓంకార బిందు సంయుక్తమ్
నిత్యం ధ్యాయంతి యోగినః
కామదం మోక్షదం చైవ
ఓంకార దేవా నమోనమో

శ్లో॥ ఓం యదక్షర పదభ్రష్టం-మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవా గురుదేవా నమోఽస్తుతే
ఓమ్ సర్వేషాం స్వస్తిర్భవతు
ఓమ్ సర్వేషాం శాన్తిర్భవతు
ఓమ్ సర్వేషాం పూర్ణంభవతు
ఓమ్ శాంన్తిః శాంన్తిః శాంతిః
ఓం సహనావవతు - సహనాభునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీ తమస్తు మావిద్విషావహై

48 Pe

Estd. 1945

Phone Shop : 73472
Resi : 76838

Supplied by :

MOHAN BINDING WORKS,
GULABCHAND STREET.
VIJAYAWADA - 520001